# బోర్డర్ పోలీస్ ఫోర్స్‌లో 220 కానిస్టేబుళ్లు

ఇండో–టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్ 'కానిస్టేబుల్/ ట్రేడ్స్‌మన్' పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. వీటిలో టెయిలర్/గార్డినర్/కాబ్లర విభాగాలున్నాయి.

మొత్తం ఖాళీలు: 220

అర్హతలు: కనీసం 8వ తరగతి పాసై ఉండాలి. సంబంధిత విభాగాల్లో ఐ.టి.ఐతో పాటు కనీసం రెండు సంవత్సరాల అనుభవం అవసరం.

ఎంపిక: ఫిజికల్ ఫిట్‌నెస్ టెస్ట్, రాత పరీక్ష ద్వారా ఎంపిక చేస్తారు.

దరఖాస్తు, జీతభత్యాలు, తదితర వివరాలకు వెబ్‌సైట్ చూడొచ్చు.

**చివరితేదీ: నవంబరు 6.**

వెబ్‌సైట్: www.itbpolice.nic.in

## యుపిఎస్‌సి

న్యూఢిల్లీలోని యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యుపిఎస్‌సి) పలు పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

వీటిలో అసిస్టెంట్ రిజిస్ట్రార్- ,
అసిస్టెంట్ ప్రొఫెసర్ (కార్డియాలజీ–7 (సంబంధిత సబ్జెక్టుల్లో పి.జి డిగ్రీ ఉండాలి. 3 సంవత్సరాల బోధన అనుభవం అవసరం). సూపరింటెండెంట్ మినరల్ ఎకానమిస్ట్ (ఇంటెలిజెన్స్)–1, అసిస్టెంట్ ప్రోగ్రామర్–18 పోస్టులు (ఎం.సి.ఎ లేదా కంప్యూటర్ అప్లికేషన్ స్పెషలైజేషన్‌తో ఎం.టెక్ లేదా బి.టెక్/బి.ఇ ఉండాలి. ఎలక్ట్రానిక్ డేటా ప్రాసెసింగ్‌లో రెండు సంవత్సరాల అనుభవం ఉండాలి. దరఖాస్తు, జీతభత్యాలు మొదలైన వివరాలకు వెబ్‌సైట్ చూడొచ్చు.

వెబ్‌సైట్:www.upsc.gov.in

**చివరితేదీ: అక్టోబరు 29**

## టాక్స్ అసిస్టెంట్ పరీక్ష

కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు, కేంద్ర ఎక్సైజ్, కస్టమ్స్ బోర్డులకు చెందిన వివిధ కమిషనరేట్లలో టాక్స్ అసిస్టెంట్ గ్రూప్ సినాన్ గెజిటెడ్ మినిస్టీరియల్ పోస్టుల భర్తీకి ఓపెన్ పోటీ పరీక్షను ఈ ఏడాది డిసెంబరు 13వ తేదీన నిర్వహించనున్నట్లు స్టాఫ్ సెలక్షన్ కమిషన్ తెలిపింది. రూ.2400 గ్రేడ్‌పేతో రూ.5200–29200పే స్కేలుతో భర్తీ చేసే ఈ పోస్టుల పోటీపరీక్షకు హాజరయ్యేవారు ఈనెల 30వ తేదీ సాయంత్రం 5గంటలలోగా పూర్తిచేసిన దరఖాస్తు ఫారాలను రీజనల్ డైరెక్టర్ (ఎస్.ఆర్), స్టాఫ్ సెలక్షన్ కమిషన్, సెకండ్ ఫ్లోర్, ఈవికె సంపత్ బిల్డింగ్, కాలేజి రోడ్, చెన్నై–600006 అనే చిరునామాకు పంపాలి. ఇతర వివరాల కోసం అభ్యర్థులు సెప్టెంబరు 26, అక్టోబరు 2తేదీతో వెలువడిన ఎంప్లాయ్‌మెంట్ న్యూస్/రోజ్‌గార్ సమాచార్ లలో ప్రచురించిన ప్రకటనను చూడవచ్చు.

మరిన్ని వివరాలకు వెబ్‌సైట్‌లో సంప్రదించవచ్చు.

వెబ్‌సైట్: www.ssc.nic.in మరియు www.sscsr.gov.in లో కూడా వివరాలు అందుబాటులో ఉంటాయి. దరఖాస్తు ఫారాలను ఈ వెబ్‌సైట్ నుంచి అభ్యర్థులు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.




## ఇండియన్ బ్యాంక్‌లో 384 ఆఫీసర్లు

చెన్నైలోని ఇండియన్ బ్యాంక్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

ప్రొబేషనరీ ఆఫీసర్లు–118 పోస్టులు. అర్హతలు, వయసు 21 నుంచి 30 సంవత్సరాల మధ్య ఉండాలి. డిగ్రీలో 55 శాతం మార్కులుండాలి.

రూరల్ మార్కెటింగ్ ఆఫీసర్లు -100 పోస్టులు, అర్హతలు, వయసు 21 నుంచి 30 సంవత్సరాల మధ్య ఉండాలి. అగ్రికల్చర్ డిగ్రీ, మార్కెటింగ్ స్పెషలైజేషన్‌లో పి.జి డిగ్రీ ఉన్నవారికి ప్రత్యేక గుర్తింపు.

ఎంపిక: 2010 జనవరి 3న జరిగే రాత పరీక్ష ద్వారా.

స్పెషలిస్ట్ ఆఫీసర్లు - 166 పోస్టులు.

దరఖాస్తు: ఆన్‌లైన్‌లో మాత్రమే పంపాలి. వివరాలకు వెబ్‌సైట్: www. indian-bank.in

ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రారంభం అక్టోబర్ 16 నుంచి.

బ్యాంక్ బ్రాంచీల్లో ఫీజు చెల్లింపు అక్టోబరు 16నుంచి

**చివరితేదీ: నవంబరు 16.**

స్పెషలిస్ట్ ఆఫీసర్లకు రాతపరీక్ష: 2010 జనవరి 3.

ప్రొబేషనరీ ఆఫీసర్లకు. 2010 జనవరి 17.



## 1017 డిగ్రీ కాలేజీ లెక్చరర్లు

రాష్ట్రంలోని గవర్నమెంట్ డిగ్రీ కాలేజీల్లో లెక్చరర్ పోస్టుల భర్తీకి ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటన విడుదల చేసింది. మొత్తం ఖాళీలు 1017

అర్హతలు: సంబంధిత సబ్జెక్టులతో పి.జిలో కనీసం 55 శాతం మార్కులుండాలి. నెట్ లేదా తత్సమాన పరీక్షలో అర్హత సాధించి ఉండాలి. పిహెచ్.డి ఉంటే నెట్/స్లెట్‌తో అవసరం లేదు.

వయసు: అన్ని పోస్టులకు జులై 1 నాటికి 18 నుంచి 34 సంవత్సరాల మధ్య ఉండాలి.

ఫీజు చెల్లించడానికి చివరి తేదీ: డిసెంబరు 28

అప్లికేషన్ ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌కు చివరితేదీ. డిసెంబరు 31. పూర్తి వివరాలకు వెబ్‌సైట్ చూడొచ్చు.

వెబ్‌సైట్: www.apspsc.gov.in

## సైంటిస్టు పోస్టులు

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంటిగ్రేటివ్ మెడిసిన్‌లో సైంటిస్టు పోస్టులకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను కోరుతున్నది.

కెమికల్ సైంటిస్టు: 1పోస్టు, మెడికల్ కెమిస్ట్రీలో పిహెచ్‌డి చేసి ఉండాలి.



ఆర్గానిక్ కెమిస్ట్రీ/ నేచురల్ ప్రొడెక్ట్ కెమిస్ట్రీలో ఏడు సంవత్సరాలు పనిచేసిన అనుభవం ఉండాలి. వయసు 45 సంవత్సరాలలోపు ఉండాలి.

కెమికల్ సైంటిస్ట్: 1పోస్టు, వయసు 40 సంవత్సరాలలోపు ఉండాలి. మెడికల్ కెమిస్ట్రీలో పిహెచ్‌డి చేసి, ఆర్గానిక్ కెమిస్ట్రీ/ నేచురల్ ప్రొడెక్ట్ కెమిస్ట్రీలో ఏడు సంవత్సరాలు పనిచేసిన అనుభవం ఉండాలి.

లైఫ్ సైన్స్: ఒక పోస్టు, 45 సంవత్సరాల లోపు ఉండాలి. లైఫ్ సైన్స్/ పార్మోకాలోజీ/ మెడికల్ బయోటెక్నాలజీ/ ఇమ్మ్యూనోలాజీ/ జువాలజీలో పిహెచ్‌డితో పాటు 7 సంవత్సరాల పనిచేసిన అనుభవం ఉండాలి.

లైఫ్ సైన్స్: ఒక పోస్టు, 40 సంవత్సరాల లోపు ఉండాలి. మైక్రోబయాలజీ/ పార్మోకాలోజీ/మెడికల్ బయోటెక్నాలజీ/ ఇమ్మ్యూనోలాజీ/జువాలజీలో పిహెచ్‌డితో పాటు 4 సంవత్సరాల పనిచేసిన అనుభవం ఉండాలి.

సైంటిస్ట్: డ్రగ్ డెలీవరీ సిస్టమ్‌లో పనిచేసేందుకు సైంటిస్టు కావాలి. 40 సంవత్సరాల లోపు ఉండాలి. ఫార్మాస్యూటికల్/కెమికల్‌లో ఎంఎస్‌సీ పాసై, 7 సంవత్సరాలు పనిచేసిన అనుభవం ఉండాలి.

కెమికల్ సైంటిస్ట్: వయసు 35 సంవత్సరాల లోపు ఉండాలి. ఆర్గానిక్ కెమిస్ట్రీ/ బయోఆర్గానిక్ కెమిస్ట్రీ, నేచురల్ ప్రొడెక్ట్ కెమిస్ట్రీ, మెడికల్ కెమిస్ట్రీలో ఎంఎస్‌సీ ఫస్ట్‌క్లాసులో పాసై ఉండాలి. కనీసం ఒక సంవత్సరం పనిచేసిన అనుభవం ఉండాలి.

కెమికల్ ఇంజినీర్: రెండుపోస్టులు. వయసు 35 సంవత్సరాల లోపు ఉండాలి. బిటెక్, బిఇ ఫస్ట్‌క్లాసులో పాసై ఉండాలి. కనీసం ఒక సంవత్సరం పనిచేసిన అనుభవం తప్పనిసరి. ఎంటెక్, పిహెచ్‌డి చేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.






సైంటిస్ట్: క్విసి, క్విఏ విభాగంలో పనిచేయాల్సి ఉంటుంది. వయసు 35 సంవత్సరాల లోపు ఉండాలి. ఆర్గానిక్ కెమిస్ట్రీ/అనలాటికల్ కెమిస్ట్రీలో ఎంఎస్‌సి ఫస్ట్‌క్లాసులో పాసై సంబంధిత విభాగంలో కనీసం రెండు సంవత్సరాలు పనిచేసిన అనుభవం ఉండాలి.

సైంటిస్ట్: ఒకపోస్టు, ఎనిమల్ హౌస్‌లో పనిచేయాలి. వయసు 35 సంవత్సరాల లోపు ఉండాలి. వెటర్నరీ సైన్స్/ పాథాలజీ, మైక్రో బయాలజీ, వైరాలజీ, మెడిసిన్‌లో డిగ్రీ లేదా పీజీలో ఫస్ట్‌క్లాసులో పాసై ఉండాలి. సంబంధిత రంగంలో కనీసం 2 సంవత్సరాలు పనిచేసిన అనుభవం ఉండాలి. పిహెచ్‌డి చేసిన వారు ఒక సంవత్సరం అనుభవం ఉంటే చాలు.

సైంటిస్ట్: ఫార్మేంటేషన్ టెక్నాలజీలో పనిచే యాలి. 35 సంవత్సరాలు దాటకూడదు. బిటెక్, ఎంటెక్‌లో ఫస్ట్‌క్లాసులో పాసై ఉండాలి.

సైంటిస్ట్ సి: లైఫ్‌సైన్స్ విభాగంలో పనిచేయాలి. 35 సంవత్సరాల లోపు ఉండాలి. బాటనీ, ప్లాంట్ సైన్స్, లైఫ్ సైన్స్‌లో పీజీ చేసి ఉండాలి. కనీసం 3 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.

ఆసక్తిగల అభ్యర్థులు 26-10-09లో అందేలా పంపాలి.

చిరునామా: కౌన్సెలి ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రిసెర్చ్, కానల్‌రోడ్డు, జమ్మూ–180001

వెబ్‌సైట్ : www.iiim.res.in/www.rrljammu.org

## క్విజ్ టైమ్ 269

1. రాజారామ్ మోహన్‌రాయ్ ఎక్కడ మరణించారు?
2. నా పోరాటం పుస్తకాన్ని రాసినదెవరు?
3. ఆక్సిన్‌ల నామకరణం చేసిన శాస్త్రవేత్త?
4. పసుపు పచ్చని పళ్లు, కూరగాయల్లో ఉండే విటమిన్ ఏది?
5. రసాయన ఎరువుల్లో లేని మూలకం ఏది?
6. తోళ్ల పరిశ్రమలలో ఉపయోగించే ఖనిజాలు?
7. నీలి విప్లవం దేనితో సంబంధం కలదు?
8. జీవశాస్త్ర పితామహుడు ఎవరు?
9. వేరు నుంచి ఉత్పన్నమయ్యే మొక్క ఏది?
10. ఇనుము తుప్పు పడితే దాని బరువు...?
11. కుక్కకాటుకు మందును ఎవరు కనిపెట్టారు?
12. యాలకులు చెట్టు యొక్క ఏ భాగం...?
13. సూయజ్ కాలువ ఏ సముద్రాలను కలుపుతుంది?
14. సూర్యుడు ఉదయించు భూమి అని ఏ దేశానికి పేరు?
15. ప్రపంచ పంచదార పాత్రగా పిలువబడే దేశం?
16. జోగ్ జలపాతం ఎక్కడ ఉన్నది?
17. భారతదేశంలో అతిపొడవైన నది ఏది?
18. రష్యాలో ఏ సంవత్సరం విప్లవం జరిగింది?
19. గాంధీజీ రాజకీయ గురువు?
20. అంతర్జాతీయ దినరేఖ దేనిగుండా పోతుంది?

### సమాధానాలు

1. ఇంగ్లాండ్
2. అడాల్ఫ్ హిట్లర్
3. వెంట్
4. ఎ
5. క్లోరిన్
6. బైరైటీస్
7. చేపల పెంపకం
8. అరిస్టాటిల్
9. కరివేప
10. పెరుగుతుంది
11. లూయిస్ పాశ్చర్
12. మొగ్గ
13. ఎర్రసముద్రం, మధ్యధరా సముద్రం
14. జపాన్
15. క్యూబా
16. కర్ణాటక
17. గంగ
18. 1917
19. గోపాల కృష్ణ గోఖలే
20. బేరింగ్ జలసంధి